క్లుప్తంగా

నేడు అనికెరకు ఎమ్మెల్సీ

శాంతిపురం: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎమ్మెల్సీ భరత్ శుక్రవారం అనికెర పంచాయతీలో పర్యటిస్తారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి జరిగే ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

నేడు ఆర్ఎస్ఎస్ భారీ ర్యాలీ

పుంగనూరు: పట్టణంలో ఆర్ఎస్ఎస్ ర్యాలీని శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆర్ఎస్ఎస్ ప్రతినిధి త్రిమూర్తిరెడ్డి తెలిపారు. ఆయన గురువారం మాట్లాడుతూ వ్యవస్థాపకులు వినాయక్ఖండ, జనార్దన్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమం స్థానిక జీఎండీ కల్యాణ మండపం నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. హిందూ బంధువులు, సంఘప్యాంట్, తెల్లచొక్కా, పట్టా, టోపీ, పదవేష్ తీసుకుని హాజరుకావాలని కోరారు.

నేడు అంబేడ్కర్ జయంతి వేడుకలు

పుంగనూరు: పట్టణంలోని మున్సిపాలిటీలో కార్యాలయంలో శుక్రవారం అంబేడ్కర్ జయంతి నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ అలీమ్బాషా గురువారం తెలిపారు. దీనికి వేడుకలకు ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.

సదుం: మండలంలో అంబేడ్కర్ జయంతి శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ ఎల్లప్ప, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి తెలిపారు. అంబేడ్కర్ భవన్లో నిర్వహించే కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరవుతున్నట్లు చెప్పారు.

గుండెపోటుతో వలంటీరు మృతి


ప్రసాద్(ఫైల్)

సదుం: మండలంలోని తిమ్మానాయనపల్లెకు చెందిన ప్రసాద్(31) అదే గ్రామంలో వలంటీరుగా పని చేస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం భోజనం చేసిన అనంతరం ఇంటి ముందు కూర్చుని ఉండగా, గుండెపోటుకు గురై మృతి చెందినట్టు కుటుంబీకులు తెలిపారు. ఆయన మృతికి సర్పంచ్ మురళీరెడ్డి, సీనియర్ నాయకుడు నాగరాజారెడ్డి, వాసు తదితరులు సంతాపం తెలిపారు.

గుడుపల్లె ఇన్చార్జి ఎంపీడీఓగా రమణ

గుడుపల్లె: ఇన్చార్జి ఎంపీడీఓగా బి.రమణ గురువారం పదవీబాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇన్చార్జి ఎంపీడీఓగా పనిచేస్తున్న శంకర్ ఈఓపీఆర్డీగా కొనసాగుతున్నారు. సూపరింటెండెంట్గా పనిచేస్తున్న బి.రమణకు ఎంపీడీఓగా ఆదనపు బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టరేట్ నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ఈ మేరకు ఆయన బాధ్యతలు చేపట్టారు.

చెరువు వద్ద హెచ్చరిక బోర్డు ఏర్పాటు



చెరువు వద్ద ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

సోమల: చెరువులు, కుంటల వద్ద అప్రమత్తంగా ఉండాలని గురువారం అవగాహన కల్పించినట్లు కందూరు సర్పంచ్ బాషా మసూద్ తెలిపారు. మంత్రి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశామన్నారు. ఈతకు వెళ్లి ప్రమాదాలల బారిన పడకుండా ఈ బోర్డులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జయశంకర్, వీఆర్వో శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది నాగిన్బాషా, నారాయణ పాల్గొన్నారు.

మే 13న జాతీయ లోక్ అదాలత్

పుంగనూరు: జాతీయ లోక్ అదాలత్ను మే 13న నిర్వహించనున్నట్లు సీనియర్ సివిల్జడ్జి వాసుదేవరావు తెలిపారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్జడ్జి కార్తీక్, అడిషినల్ జూనియర్ సివిల్జడ్జి సింధుతో కలసి ఆయన గురువారం సాయంత్రం న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ జాతీయ లోక్అదాలత్లో అధిక కేసులను పరిష్కరించేందుకు న్యాయవాదులు, కక్షిదారులు, అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు గల్లా శివశంకర్నాయుడు, కార్యదర్శి ఆనందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

108లో ప్రసవం


శిశువును బంధువులకు అప్పగిస్తున్న సిబ్బంది

శాంతిపురం: ప్రసవం కోసం ఆస్పత్రికి తరలిస్తున్న ఓ మహిళ మార్గం మధ్యలో 108 అంబులెన్స్లోనే మగబిడ్డకు జన్మనిచ్చింది. సి.బందపల్లెకు చెందిన రోహిణి(26)కు గురువారం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందజేశారు. శాంతిపురం నుంచి అంబులెన్స్ వెళ్లి గర్భిణిని కుప్పం ఆస్పత్రికి తరలిస్తుండగా నొప్పులు అధికం కావడాన్ని గమనించిన ఈఎంటీ శివశంకర్, పైలట్ కృష్ణమూర్తి 108లోనే ఆమెకు పురుడుపోశారు. తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు.

పేట్రేగుతున్న ఇసుకాసురులు

పలమనేరు రెవెన్యూ డివిజన్లోని కౌండిన్య నది పరివాహక ప్రాంతాల్లో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. పట్టపగలే జేసీబీ వాహనాలతో నది అంచుల్లో తవ్వి ట్రాక్టర్లతో ఇసుకను ఏమాత్రం బెదరకుండా తోలేస్తున్నారు. ఫలితంగా నదికి ఆనుకుని ఉన్న రైతుల భూములు కుచించుకుపోతున్నాయి. దీంతో ఇసుకాసురులను ఎలా కట్టడి చేయాలో దిక్కుతోచక బాధిత రైతులు ఆవేదన చెందుతున్నారు.

- కౌండిన్య నది అంచున ఉన్న పొలాలే వారి టార్గెట్
- పట్టపగలే జేసీబీలతో తోడి ట్రాక్టర్లలో తరలిస్తున్న వైనం
- రహస్యంగా గ్రామాల్లో డంప్
- ఆపై రాత్రివేళ కర్ణాటక బార్డర్ దాటిస్తే కాసుల వర్షం
- భూములు కుచించుకుపోతున్నాయని రైతుల ఆవేదన



పెద్దపంజాణి మండలం శివాడి వద్ద జేసీబీలతో ఇసుకను తోడి ట్రాక్టర్లతో తరలిస్తున్న దృశ్యం



కౌండిన్య నదికి ఆనుకుని రైతుల పొలాల నుంచి సేకరించిన ఇసుక

పలమనేరు: ఇసుక వ్యాపారులు రెచ్చిపోతున్నారు. కౌండిన్య నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న పొలాలను టార్గెట్గా చేసుకుని తెల్లబంగారాన్ని యథేచ్ఛగా తరలిస్తున్నారు. కౌండిన్య నది కర్ణాటకలో పుట్టి రామసుముద్రం, పుంగనూరు, చౌడేపల్లి, పెద్దపంజాణి మీదుగా ఓ పాయ వస్తోంది. పెద్దపంజాణి మండలంలోని మాడి చెరువు మొరవ నుంచి మరోపాయ, గంగవరం మండలంలో రెండు పాయలు కలసి కౌండిన్య నది పలమనేరు మండలం మీదుగా కౌండిన్య అడవిలో దూరి తమిళనాడులోని బంగాళాఖాతంలోకి కలుస్తుంది. గత ఐదేళ్లుగా ఈ ప్రాంతంలో వర్షాలు సమృద్ధిగా కురవడంతో నది నిత్యం ప్రవహిస్తూనే ఉంది. దీంతో నదిపై కట్టిన చెక్డ్యామ్లలో సైతం నీరు నిల్వ ఉంది. ఈ ప్రాంతంలో ఇసుక నిల్వలకు కౌండిన్య నది మాత్రమే ఆధారం. గతంలో ప్రభుత్వ రీచ్లు సైతం కౌండిన్యలోనే ఉండేవి. అయితే ప్రస్తుతం నదిలో నీరు నిల్వ ఉంది. దీంతో ఇసుకాసురుల కన్ను నదికి ఆనుకుని ఉన్న రైతుల భూములపై పడింది. నది అంచుల్లోకి జేసీబీ వాహనాలను పంపి రైతుల పొలాల కింది భాగంలో నుంచి ఇసుకను తోడేస్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే తాము మీ పొలంలోకి రాలేదని, నదిలో ఇసుకను తోడుకుంటున్నామంటూ బుకాయిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు.

బార్డర్ దాటిస్తే కాసులే కాసులు..

స్థానికంగా ఇసుక ట్రాక్టర్ రూ.3 వేల దాకా ఉంది. అదే ట్రాక్టర్ సరిహద్దు దాటి కర్ణాటకలోకి తీసుకెళ్తే అక్కడ రూ.5వేలకు పైగా పలుకుతోంది. దీంతో అక్రమార్కులు పట్టపగలే కౌండిన్యలో ఇసుకను తోడి రహస్య ప్రదేశాల్లో డంప్ చేసి ఆపై రాత్రిపూట సరిహద్దులు దాటించి రెట్టింపు ఆదాయం గడిస్తున్నారు. భారీ లాభాలు వస్తుండడంతో వేలకు వేలు అద్దెలు చెల్లించి రోజంతా జేసీబీతో తవ్వకాలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

కుచించుకుపోతున్న భూములు..

నదికి ఎత్తులోని పంటపొలాల కింద జేసీబీతో ఇసుకను తోడేస్తుండడంతో పైనుంచి మట్టి పెళ్లలు విరిగి పడి భూములు కుచించుకుపోతున్నాయి. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే వర్షాలకు నది ప్రవహించినపుడు కచ్చితంగా భూములు కోసుకుపోతాయని వారు ఆవేదన చెందుతున్నారు.

ఈ గ్రామాల్లోనే ఎక్కువ..

పెద్దపంజాణి మండలంలోని మాడి, శివాడి, ముదరంపల్లి, గంగవరం మండలంలోని జీడిమాకులపల్లి, మారేడుపల్లి, క్యాటిల్ఫామ్, పలమనేరు మండలంలోని రామాపురం, కురప్పల్లి, గడ్డూరు, జల్లిపేట, కూర్మాయి, సముద్రపల్లి, కృష్ణాపురం, ముసలిమొడుగు తదితర గ్రామాల్లో రైతుల భూములు ఇసుక వ్యాపారుల కారణంగా దెబ్బతింటున్నాయి.

చెరువులనూ వదలడం లేదు

డివిజన్ పరిధిలోని పలు చెరువుల్లో ఇసుక తవ్వకాలు సాగుతూనే ఉన్నాయి. అక్రమార్కులు జేసీబీ వాహనాలతో ఇసుక నిల్వలను గుర్తించి యథేచ్ఛగా ఇసుకను తోడేస్తున్నారు. ముఖ్యంగా బైరెడ్డిపల్లి పెద్దచెరువులో నిత్యం జేసీబీ వాహనాలు, ట్రాక్టర్లతో కిటకిటలాడుతూ కనిపిస్తుంటాయి. ఇదే పరిస్థితి పలు చెరువుల్లో సాగుతున్నట్టు సమాచారం.

పట్టించుకోని సంబంధిత శాఖలు

ఇసుక అక్రమరవాణాపై సెబ్(స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో), మైనింగ్, రెవెన్యూ, సంబంధిత పంచాయతీ అధికారులు, పోలీసులు ఇసుక చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇందుకు సంబంధించి ఏపీ వాల్టాచట్టం–2002 సైతం అమల్లో ఉంది. కానీ ఏ ఒక్క శాఖ అధికారులు కూడా ఇసుక రవాణాపై స్పందించడం లేదని రైతులు బాధపడుతున్నారు. ఏ ఇసుకాసురుడ్ని మాట్లాడినా తాము అధికారపార్టీ నాయకులకు సన్నిహితులమని అధికారులను ఏమార్చుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే కడుపుమండిన కర్షకులు అధికారులు చర్యలు తీసుకోకపోతే జిల్లా అధికారులను ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నారు.

ఆర్టీవో కార్యాలయ నిర్మాణానికి స్థల పరిశీలన


పుంగనూరులో స్థలాన్ని పరిశీలిస్తున్న డీటీసీ నిరంజన్రెడ్డి, నరసింహప్రసాద్

పుంగనూరు: పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీవో కార్యాలయం కోసం పక్కా భవనం నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు డీటీసీ నిరంజన్రెడ్డి తెలిపారు. ఆయన గురువారం స్థానిక మున్సిపల్ కమిషనర్ నరసింహప్రసాద్రెడ్డితో కలసి గూడూరుపల్లె, రాగానిపల్లె ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. డీటీసీ మాట్లాడుతూ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు స్థలాన్ని ఎంపిక చేసి, భవన నిర్మాణ పనులు చేపడతామన్నారు. ఆర్టీవో ఆఫీసుకు అనువైన స్థలంగా రాగానిపల్లె ప్రాంతం అనువుగా ఉంటుందని నివేదికలు ప్రభుత్వానికి పంపుతామన్నారు. ఈయన వెంట స్థానిక మున్సిపల్ సర్వేయర్ కిరణ్మయి, ఎంవీఐ రవీంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలపై సమీక్ష


గృహ నిర్మాణాలపై సమీక్షిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్

పెద్దపంజాణి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీఓ టి. శ్రీనివాస విశ్వనాథ్ జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాల ప్రగతిపై సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గత రెండు వారాలుగా మండల ప్రగతి దిగజారుతూ వస్తోందని, ఇది మంచి పద్ధతి కాదని అసహనం వ్యక్తం చేశారు. గృహ నిర్మాణంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు వ్యక్తిగత శ్రద్ధ తీసుకుని వారి సచివాలయ పరిధిలో గృహ నిర్మాణ ప్రగతిని మెరుగు పరుచుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంటు రాజేంద్రన్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులను అడ్డుకున్న గ్రామస్తులు


ఆర్టీసీ బస్సులను అడ్డుకున్న గ్రామస్తులు

రొంపిచెర్ల: బస్టాండులో నిలపడం లేదంటూ గ్రామస్తులు ఆర్టీసీ బస్సులను అడ్డుకున్న సంఘటన బండకిందపల్లె గ్రామ పంచాయతీలోని మట్లోళ్లపల్లె వద్ద గురువారం చోటుచేసుకుంది. పీలేరు–తిరుపతి మధ్య తిరుగుతున్న ఆర్డనరీ బస్సులు మట్లోళ్లపల్లె బస్టాప్ వద్ద నిలపడం లేదన్నారు. దీంతో 10, ఇంటర్ పరీక్షలకు హాజరు కావాల్సిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్లను అడిగితే తమనే బెదిరిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. కొందరు డ్రైవర్ల తప్పు మాదేనని ఇక నుంచి బస్సులు నిలుపుతామని హామీ ఇవ్వడంతో బస్సులను వదిలారు. ఆర్టీసీ బస్సులు నిలపకపోతే జాతీయ రహదారిలో బస్సులు పోకుండా అడ్డుకుంటామని గ్రామస్తులు హెచ్చరించారు.

భూసార పరీక్షలపై రైతులకు శిక్షణ


భూ సార పరీక్షలపై శిక్షణ ఇస్తున్న వ్యవసాయాధికారులు

రొంపిచెర్ల/సదుం : భూసార పరీక్షలతోనే వ్యవసాయ పంటలను రైతులు సాగు చేయాలని చిత్తూరు వ్యవసాయ రైతు శిక్షణ కేంద్రం సహాయ సంచాలకులు నాగపద్మిని అన్నారు. బోడిపాటివారిపల్లె గ్రామ పంచాయతీలో గురువారం భూ సార పరీక్షలపై రైతులకు ఒక రోజు శిక్షణ ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ భూమి పోషక సామర్థ్యాన్ని తెలుసుకుంటే, ఏ నేలలో ఎలాంటి పంటలు సాగు చేయాలో తెలుస్తుందన్నారు. గట్టు మీదగాని, నీరు నిల్వ ఉండే చోటగాని, ఎరువు నిల్వ చేసిన చోటగాని భూ సార పరీక్షలు చేయరాదని తెలిపారు. ఎకరాకు 8 నుంచి 10 చోట్ల పరీక్ష చేయాలని సూచించారు. పంట కోసిన 54 రోజుల వరకు ఆ భూమిలో పరీక్ష చేయరాదని సూచించారు. నేల వాతావరణంలో ఏర్పడే దుష్పరిణామాలను అరికట్టవచ్చని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల ఏవో సుధారాణి, ఏఈవో ఖాదర్వల్లీ, ఆర్బీకే సహాయకులు వెంకటరమణ నాయక్, శ్రావణి పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై శిక్షణ


పెద్దపంజాణి/వి.కోట: మపలమనేరు నియోజకవర్గంలోని పెద్దపంజాణి, వి.కోట మండలాల్లో రాజుపల్లి రైతు భరోసా కేంద్రంలో భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు. భూమి ఆరోగ్యం, భూసార పరీక్ష చేసే విధానంపై సిబ్బందికి, రైతులకు గురువారం పుంగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శివకుమార్ మండలస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. భూసార పరీక్షలకు ఏప్రిల్, మే నెలలు అనువైనవిగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఓ రఫీబా, నాయకులు తమ్మిరెడ్డి, శంకర్ రెడ్డి, కృష్ణప్ప, ఏఏబీ బోర్డు చైర్మన్ సురేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై శిక్షణ

రామకుప్పం: మండలంలోని విజలాపురం ఆర్బీకే పరిధిలో గురువారం ఏఓ అమృత ఆధ్వర్యంలో భూమి ఆరోగ్యం, భూసార పరీక్షలపై రైతులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏడీఏ అన్నపూర్ణ మాట్లాడుతూ వర్షాల ఆధారంగా పండే పొలాల్లో మూడేళ్ల కొకసారి 2.5 ఎకరాల్లో 8 నుంచి 10 చోట్ల వీ ఆకారంలో మట్టిని సేకరించి క్వాడ్రెడ్ పద్ధతిలో నాలుగు భాగాలు చేసి అరకిలో వచ్చిన తరువాత ఆ శాంపిల్ను ప్లాస్టిక్ బ్యాగ్లో వేసి రైతు, పంటల వివరాలు పరీక్ష కేంద్రానికి పంపాలన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

– ఎమ్మెల్సీ భరత్



ప్రజల సమస్యలు వింటున్న ఎమ్మెల్సీ భరత్

కుప్పంరూరల్: సీఎం జగన్మోహన్రెడ్డి హయాంలో కుల, మత, రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తునున్నట్లు చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ అన్నారు. గురువారం మండలంలోని చెక్కునత్తం పంచాయతీలోని కాలనూరు, కూసూరు, అడవిములకలపల్లె, బాబునగర్, దోలగుట్ట గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 386 కుటుంబాలను సందర్శించి, లబ్ధిదారులకు బుక్లెట్లు అందజేశారు. ప్రజల నుంచి వచ్చిన రేషన్కార్డు, పెన్షన్, హౌసింగ్ సమస్యలను అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భరత్తో పాటు కార్యక్రమంలో వన్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్పర్సన్ వనిత, ఎంపీపీ అశ్విని, జెడ్పీటీసీ సభ్యుడు ఏడీఎస్ శరవణ, పార్టీ మండల కన్వీనర్ మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పంపిణీ

కుప్పం పట్టణం పాతపేటలో కాపురమున్న జీవరత్నం భార్య రాణి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ1.5 లక్షల నగదును గురువారం ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ చైర్మన్ సుధీర్ అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మునస్వామి, కౌన్సిలర్ సురేష్ పాల్గొన్నారు.

క్షతగాత్రులకు చెక్కుల పంపిణీ


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ భరత్

రామకుప్పం: రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులకు ప్రభుత్వం నుంచి మంజూరై నగదుకు సంబంధించిన చెక్కులను గురువారం ఎమ్మెల్సీ భరత్ పంపిణీ చేశారు. ఉన్సిగానిపల్లి పంచాయతీకి చెందిన మహిళా సంఘాల సభ్యులు గత నెల 31వ తేదీన వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో పాల్గొనడానికి వస్తూ రోడ్డు ప్రమాదానికి గురై మహిళలు ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. ఈ మేరకు గురువారం మండలంలోని ఉన్సిగానిపల్లెకు చెందిన 37 మందిలో 35 మందికి రూ.25 వేలు చొప్పున, ఇద్దరికి రూ.2 లక్షలు వంతున మొత్తం రూ.12.75 లక్షలు చెక్కులను అందజేశారు. మరో ఇద్దరికి రూ.2 లక్షలను త్వరలోనే అందజేయనున్నట్లు ఎమ్మెల్సీ భరత్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సుబ్రమణ్యం, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి, పార్టీ మండల కో కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచ్ నేత్రావతి, ఎంపీటీసీ సభ్యురాలు సులోచన, నేతలు నాగిరెడ్డి, గుర్రప్ప, రాంబాబు, చంద్రశేఖర్ రెడ్డి, నరసింహులు, తహసీల్దార్ మురళి, ఎంపీడీఓ రాధాకృష్ణ, పీహెచ్సీ వైద్యాధికారి అల్తాఫ్ హుస్సేన్ పాల్గొన్నారు.

తారు రోడ్డు కోసం మంత్రికి వినతి


రోడ్డు వేయాలని మంత్రి పెద్దిరెడ్డికి వినతి పత్రం ఇస్తున్న గ్రామస్తులు

రొంపిచెర్ల: మండలంలోని గానుగచింత గ్రామ పంచాయతీలోని కాకులారంపల్లెకు తారు వేయాలని గ్రామస్తులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి గురువారం వినతి పత్రం అందజేశారు. తిరుపతిలోని మంత్రి నివాసంలో ఆయన్ను కలసి తమ గోడును చెప్పుకున్నారు. గ్రామానికి రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. గ్రామాల్లో ఇళ్లు నిర్మించుకోవాలంటే ఇసుక, ఇటుకలు రావాలంటే రోడ్డు లేక ట్రాక్టర్లు రావడం లేదని విన్నవించారు. దీంతో మంత్రి మాట్లాడుతూ తారు రోడ్డు వేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. టెండర్లు కూడా పూర్తయ్యాయని వెంటనే రోడ్డు పనిని చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఇంటింటా 'జగనన్నే మా భవిష్యత్'


పుంగనూరు మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ అలీమ్బాషా, ఫక్రుద్దీన్షరీఫ్ ప్రచారం


సదుం: కరపత్రాలను పంచుతున్న నాయకులు, గృహసారథులు


కల్లూరులో ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు


చిక్కపల్లెతాండాలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్న నేతలు

పుంగనూరు: నియోజకవర్గంలో 'జగనన్నే మా భవిష్యత్' ఇంటింటికీ సాగుతోంది. పట్టణంలోని 7,8,12 వార్డులలో గురువారం మున్సిపల్ చైర్మన్ అలీమ్బాషా, రాయలసీమ జిల్లాల మైనారిటీ సెల్ ఇన్చార్జ్ ఫకృద్దిన్ షరీఫ్ ఇంటింటికీ వెళ్లి 'జగనన్నే మా భవిష్యత్తు... మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమ ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు. వీరితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్లు సిఆర్.లలిత, నాగేంద్ర, కౌన్సిలర్లు పూలత్యాగరాజు, జెపి.యాదవ్, జయభారతి, మమతరాణి, నరసింహులు, ఆదిలక్ష్మి, రాఘవేంద్ర, రేష్మా, భారతి, జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఖాన్ పట్టణంలో ఇంటింటికీ వెళ్లి, కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజల అనుమతితో ఇంటి గోడలపై స్టిక్కర్లు అతికించారు. కన్వీనర్ వరదారెడ్డి, నాయకులు రాజేష్, సురేష్, మహబూబ్బాషా, ఖాదర్బాషా, రమణ, సలామత్ పాల్గొన్నారు.

కల్లూరు మండలంలో..

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని కల్లూరులో గురువారం 'జగనన్నే మాభవిష్యత్తు– మానమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ కన్వీనరు ముర్వత్ భాషా, స్థానిక సర్పంచ్ షుకూర్, ఎస్ఎస్ రెడ్డి ప్రకాష్, ఎంపీటీసీ రెడ్డి అహమ్మద్, ఎం.నరశింహులు సాహినా పాల్గొన్నారు.

సదుంలో

సదుం: మండలంలో పలు పంచాయతీల్లో మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అభిప్రాయాలను తెలుసుకుని, వివరాలు నమోదు చేశారు. వారి అనుమతితో స్టిక్కర్లను అంటించారు.

జోరుగా మా నమ్మకం నువ్వే జగన్

రామకుప్పం: మండలంలోని అటవీ గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జోరుగా సాగుతోంది. గురువారం మండలంలోని చిక్కపల్లె తండా, పెద్ద తండా, 89 పెద్దూరు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, స్థానిక సర్పంచ్లు, పార్టీ నేతలు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు.

ఇంటింటా 'జగనన్నే మా భవిష్యత్'

సోమల: మండల కేంద్రంలోని దిగువ వీధిలో వైఎస్సార్సీపీ యూత్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలాసూరి ఆధ్వర్యంలో గురువారం మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రభాకర, సచివాలయ కన్వీనర్ శ్రీనివాసులు, వెంకటరమణ, చక్రపాణి, చెన్నకేశవులు, పురుషోత్తం, ప్రసాద్ పాల్గొన్నారు.

జోరుగా జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం

పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీ, మండలంలోని పలు సచివాలయాల పరిధిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జోరుగా సాగుతోంది. సంబంధిత సచివాలయాల కన్వీనర్లు, పార్టీ శ్రేణులు, గృహసారథులతో కలసి గురువారం ఇంటింటికి వెళ్లి ప్రజామద్దతు కోరారు. మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో శాంతి రమేష్, ఎస్టీ మహ్మద్ షరీఫ్, గోపాలకృష్ణారెడ్డి, రూరల్ మండలంలోని టి.వడ్డూరు సచివాలయ పరిధిలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మునస్వామి, కొలమాసనపల్లిలో మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ


రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న సికిందర్, కరీముల్లా


పుంగనూరులో రంజాన్ తోఫాను పంపిణీ చేస్తున్న ఆనంద, కరీముల్లా

పుంగనూరు: పట్టణంలోని కుమ్మరవీధిలో మదీనా మసీద్ ఆధ్వర్యంలో 250 మంది పేద ముస్లింలకు రంజాన్తోఫాను గురువారం పంపిణీ చేశారు. పట్టణ ముస్లిం నాయకులు సికింధర్, కరీముల్లా, నౌషాద్, అయూబ్ఖాన్ ఆధ్వర్యంలో సుమారు రూ.2 లక్షలు విలువ చేసే నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. రంజాన్ను పురస్కరించుకుని ఈ తోఫాను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాదర్బాషా, సయ్యద్బాషా, గౌస్పీర్, జావీద్, మస్తాన్, దాదాపీర్, బావాజాన్, ఖాసీమ్ తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు: పట్టణ మాజీ సర్పంచ్, దివగంత అబ్దుల్ రహీమ్ సాహెబ్ స్మారకార్థం ఆయన కుమారుడు బిఏఆర్.మహమ్మదాలి 1500 మందికి రంజాన్తోఫా పంపిణీ చేశారు. గురువారం ఎన్ఎస్.పేట, ఎంబీటీరోడ్డు, కుమ్మరవీధి, కొత్తపేట ప్రాంతాల్లో సుమారు రూ.12 లక్షలు విలువ చేసే సరుకులు పంపిణీ చేశారు. ఇరవై ఏళ్లుగా మహమ్మదాలి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పట్టణంలోని సుమారు 1200 మందికి ప్రతినెలా రూ.2 వేలు చొప్పున పెన్షన్ పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని ఎంఎం. ఆనంద, కరీముల్లా, గౌస్బాషా నిర్వహించారు.

శని, ఆదివారాల్లో గడప గడపకు..

గంగవరం: మండలంలో మామడుగు గ్రామ సచివాలయ పరిధిలో శనివారం, చౌడిరెడ్డిపల్లి, కురప్పల్లి, బత్తనపల్లి, లక్ష్మీపురం గ్రామాల్లో ఆదివారం రెండు రోజుల పాటు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మండల పార్టీ కన్వీనర్ మోహన్రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటిరోజు మామడుగు గ్రామ సచివాలయ పరిధిలో, రెండవ రోజు ఆదివారం చౌడిరెడ్డిపల్లి, కురప్పల్లి, బత్తనపల్లి, లక్ష్మీపురం గ్రామాల్లో ఎమ్మెల్యే వెంకటేగౌడ పర్యటిస్తారని చెప్పారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరు కావాలన్నారు.

ఇళ్ల స్థలాలకు మార్కింగ్

రొంపిచెర్ల: స్థానిక పంచాయతీలోని గానుగచింత రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా ఇళ్ల పట్టాలకు మార్కింగ్ ఇచ్చినట్లు సర్పంచ్ ఇబ్రహీంఖాన్ గురువారం తెలిపారు. త్వరలోనే 170 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తామని అన్నారు. పేదలకు ఇళ్లు నిర్మించుకునేందుకు నిధులు మంజూరు చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ సిరాజున్నీసా, కార్యదర్శులు నాగరాజ, రవిచంద్రాబాబు, మండల సర్వేయర్ సులోచన, సచివాలయ ఇంజనీర్లు వనజ, రెడ్డి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాభారత యజ్ఞం

శాంతిపురం: కర్లగట్టలోని ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి వారి ఆలయం వద్ద మహాభారత యజ్ఞం ఘనంగా సాగుతోంది. 19 రోజుల పాటు సాగనున్న ఈ ఉత్సవాల్లో భాగంగా గురువారం యయాతి చరిత్ర, చంద్రవంశావళి ఘట్టాలను ప్రదర్శించారు.

వైభవంగా వసంతోత్సవం


ఉత్సవమూర్తుల ఊరేగింపు

శాంతిపురం: కెనమాకులపల్లెలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి వసంతోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో స్వామి, అమ్మవార్లతో పాటు గ్రామంలో యువకులు రంగులు చల్లుకుని సంబరాలు చేసుకున్నారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారి ఉత్సవమూర్తులను గ్రామంలో ఊరేగించారు.

ఘనంగా అగ్నిగుండం ప్రవేశం


సింహవాహనంపై అమ్మవారు

గుడుపల్లె: మండలంలోని ఒంటిపల్లె సమీపంలోని రాళ్లగంగమాంబ ఆలయంలో గురువారం అగ్నిగుండం ప్రవేశం ఘనంగా జరిగింది. 12 రోజులుగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా అమ్మవారిని విశేషాలంకరణం చేశారు. అమ్మవారిని సింహవాహనంపై కొలువుదీర్చి ఊరేగించారు.అలాగే పచ్చిగెరిగతో ఆలయ ప్రదక్షిణ చేశారు. అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తి, పచ్చిగెరిగతో పూజారులు, భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేశారు.